"ఓ నీడ కథ"

అద్భుతరావు ఓ కాలేజి స్టూడెంట్. పదిహేడేళ్ళ ప్రాయం ఉన్నా, సన్నగా... పీలగా ఉంటాడతను. అతనికి మంచి డిటెక్టివ్ అయిపోవాలని కోరిక.

డిగ్రీ అయిన తరువాత ఇంటిలిజెన్స్ ఆఫీసరు పోస్టుకో, ఆయ్.సి.ఎస్ కో వెళ్ళిపోవాలని అద్భుతరావ్ ఆశయం. వాటికైతే శారీరక దృఢత్వం అక్కర్లేదని, మెదడులో తెలితేటలు సమృద్ధిగా ఉంటే చాలని ఎక్కడో చదివాడు. చిన్న పల్లెటూరు నుండి వచ్చిన అద్భుతరావ్, తన క్లాస్‌మేట్ శ్రీనివాస్‌తో కల్సి రూమ్ తీసుకున్నాడు.

ఏదో అర్జంటు పనుందని శ్రీనివాస్ నిన్న వాళ్ళ ఊరెళ్ళాడు. కాలేజీలో ఏదో బాయ్‌కాట్ జరగడంతో ఎక్కడికీ వెళ్ళకుండా ఇంట్లోనే ఉండిపోయాడు అద్భుతరావ్.

'ఇంట్రావర్ట్' జాతిలో అగ్రస్థానమివ్వచ్చు అతనికి. అవతల వీధిలో ఉన్న ఓ బడ్డీ పుస్తకాల కొట్టులో డిటెక్టివ్ నవల్సు అద్దెకి తెచ్చుకున్నాడు. ఒకటేమో 'దెయ్యాల పండుగ', ఇంకోటి 'నీ రక్తం రుచి చూస్తా', మధ్యాహ్నం అంతా కూర్చుని మెదట నవల చదివాడు. ఒక్కొక్క పేజీ తిప్పుతుంటేనే భయం వేస్తూంది. ఆ రచయిత దయ్యాల్తో పరిచయం ఉన్నవాడో ఏమోగాని క్షణక్షణం గుండె జలదరించేలా రాసాడు.

అలాగే చీకటి పడిపోయింది. కాబోయే డిటెక్టివ్ అద్భుతరావ్ మధ్యాహ్నం అంతా కూర్చుని చదివిన నవల... అతని మనసులో భయాన్ని లేపుతోంది. వెన్నెముకలోంచి వణుకు పుట్టుకొస్తూంది జ్వర మొచ్చేలా వళ్ళంతా వేడిగా అయిపోయింది. ప్రొద్దున్న వచ్చిన కేరేజీలో అన్నం తినేసాడు.

చుట్టూ కీచురాళ్ళు గుయ్యిమంటున్న శబ్దం... అక్కడెక్కడో విన్పిస్తున్న కుక్క మూల్గులు... రయ్యి రయ్యిన వీస్తున్న గాలి వళ్ళు జలదరిస్తోంది అద్భుతరావ్‌కి .... ఇంతలో ఎందుకో మెలకువ వచ్చి పెరట్లోకి వెళ్ళాడు అతను వణుకుతూనే. అడుగుతీసి అడుగు వేస్తుంటే... వెనకాల ఎవరో ఉన్నట్టుగా అన్పిస్తూంది. ఇంతలో రివ్వుమ ఒక గాలి తిమ్మెర అతని శరీరాన్ని పులకరించింది. వెనకాల ఉన్న బొప్పాయి చెట్టు నీడ మనిషి నీడలా కన్పించి... గుండె ఝల్లుమనిపోయి... స్పృహ తప్పిపోయింది... అద్భుతరావు ఆ మర్నాడు శ్రీనివాస్ వచ్చే వరకూ నేలమీదే పడుకున్నాడు...

హిప్నోరవి

తడుముకొంటున్న ప్రాసిక్యూటర్ వైపు చూసి ఆమె నవ్వింది.

"నేనే సౌందర్య అని పిలవబడే ఆ హతురాలిని!"

29

'తన ప్రియుణ్ణి రక్షించుకునేందుకు కోర్టుకు వచ్చిన దయ్యం!'

'దెయ్యాలున్నాయని నిరూపించిన మరో వాస్తవ కథ'

'పోలీస్ కస్టడీలో వున్న దయ్యం!'

పేపర్లు ఆ న్యూస్‌ని ప్రముఖంగా ప్రకటించి... డబ్బు చేసుకొంటున్నాయి.

మదన్ చనిపోయేడన్న న్యూస్ విన్న దగ్గర్నుండీ బలరాం తాగుతూ ఏడుస్తున్నాడు! ఏడుస్తూ తాగుతున్నాడు!

పాపయ్య ఆ సంగతి విని క్షణ కాలం నివ్వెర పోయేడు!



ఎవరు తీసుకొన్న గోతిలో వారు — కాస్త ఆలస్యంగానైనా పడి తీరతారన్న నిజం తెలిసిన వాడతను.

మదన్ చేసే అకృత్యాలు అంతకి దారి దీసి తీరతాయని అతనికి తెలుసు!

'అలా పీపాలకొద్దీ తాగితే మదన్ బాబు బతికొస్తాడా?' అన్నాడు పాపయ్య బలరాం మీద చిరాకు పడుతూ.

బలరాం ఏడుపు స్థాయి హెచ్చించేడు.

'నీకు తెలవదురా పాపయ్య! నేను ఒంటరిగాణ్ణయి పోయేను! అటు కట్టుకున్న పెళ్ళాం పోయింది! ఇటు నమ్ముకున్న స్నేహితుడూ పోయేడు! ఇక నేనేం చూసుకొని బ్రతకాలి! నాకింక దిక్కెవ్రా!'

'ఆ పీపాలు చూసుకొని బతుకు బాబూ!' అన్నాడు పాపయ్య హేళనగా.

'నీ కట్లాగానే వుంటుంది! మదన్ పోయేడు! ఇక ఈ ఆస్తికి ఎవరు దిక్కు? దీన్ని ఇంకెవరు అనుభవిస్తారు?" అంటూ మందు నిషా తలకెక్కి రాగాలు తియ్యసాగేడు బలరాం.

"ఉష్! అయ్యగారొస్తున్నారు! నోర్మూస్తావా?" అన్నాడు పాపయ్య కంగారు పడుతున్నట్లుగా.

"ఇక ఈ కొంపకి అయ్యగారెవ్రా! అంతా పోయేరు!" అంటూ గాల్లోకి చేతులూపుతూ వెనక్కు తిరిగేడు బలరాం!

అంతే! అతని చేతులు గాల్లో అలాగే నిలబడి పోయేయి!

మందు నిషా దిగిపోయినట్లయింది.

"కళ్ళు నలుపుకొని... మీరా? మీరు బతికే వున్నారా?" అంటూ ముద్ద ముద్దగా అడిగేడు బలరాం, విస్మయంగా.

అతను బలరాం మాటల్ని వినిపించుకోకుండా "పాపయ్యా!" అంటూ పిలిచేడు.

"సిత్తం బాబూ!" అన్నాడు పాపయ్య వినయంగా.

"ఈ పేపరు చూసేవా? మనం వేసిన ప్లాను వికటించింది" అన్నాడాయన బాధగా.

"ఏం జరిగింది బాబూ!" అన్నాడు పాపయ్య ఆత్రుతగా.

"మదన్ నయనని చంపేడు. మదన్ని మరెవరో చంపేరు! తన ప్రియుణ్ణి రక్షించు కొనేందుకు తనని చంపింది రవీంద్ర కాదని చెప్పడానికి కోర్టు కొచ్చింది నయన. దయ్యమే అలా వచ్చిందని గోలగా వుంది. అంటే....." అంటూ ఆగి పాపయ్య వైపు చూసేడాయన.

"అర్థమైంది బాబూ! ఏది జరక్కూడదను కొన్నామో అదే జరిగిపోయింది!" అన్నాడు పాపయ్య దుఃఖంతో పూడుకు పోయిన గొంతుతో.

"ఏడ్చినందువల్ల ఏమీ ప్రయోజనం లేదు! మనం వెంటనే గుంటూరు హైకోర్టుకి నెక్స్ట్ హియరింగ్‌కి అందుకోవాలి! అక్కడి కెళ్తేగాని నిజానిజాలు తెలియవు" అన్నాడాయన నిర్లిప్తంగా.

"అలాగే బాబూ! ఇప్పుడే చణాల్లో వచ్చేస్తాను!" పాపయ్య గబగబా బయట కొచ్చేడు.

"బావా!"

సింహాచలం అతన్ని పిలిచేడు.